



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
డిసెంబర్ 19, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-




2లో

# ఆటోల్లో అసెంబ్లీకి..!

**ఖాకీ చొక్కాలు ధరించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు**

**ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**

**'అదానీ వ్యవహారంలో' సీఎం వ్యాఖ్యలపై మెరుపు నిరసన**

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై రోజుకో రూపంలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బుధవారం ఖాకీ చొక్కాలతో అసెంబ్లీకి వచ్చారు. అదర్శ్ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు ఉదయం 9.30కు చేరుకున్న నేతలు ఖాకీ చొక్కాలు ధరించి అటోల్లో అసెంబ్లీకి బయలుదేరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, బండారి లక్ష్మారెడ్డి స్వయంగా అటోలు నడిపారు. మార్గంమధ్యలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన వాహనాన్ని అపి నిరసన తీరు బాగుంది అంటూ వీడియో తీసుకున్నారు. కాగా బీఆర్ఎస్ జెండాలతో కూడిన అటోలతో పలువురు అటో కార్మికులు కేటీఆర్ నడుపుతున్న అటోను అనుసరిస్తూ అసెంబ్లీ వద్దకు చేరుకున్నారు. ప్రవేశ ద్వారం వద్ద అటోలను పోలీసులు అడ్డుకోవడంతో ఎమ్మెల్యేలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ సభకు వచ్చారు. అంతకుముందు అదర్శనగర్ క్వార్టర్స్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

అటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలేమయ్యాయి?



## అంబేడ్కర్ చరిత్రను తుడిచిపెట్టే కుట్రలు!

కాంగ్రెస్ బండారాన్ని అమిత్‌షా బయటపెట్టారు .. దాంతోనే కొత్త నాటకాలు.. ప్రధాని మోదీ ఆగ్రహం

హెూం మంత్రి వ్యాఖ్యలకు సమర్థన

అంబేద్కర్‌కు వ్యతిరేకంగా ఎన్నటికీ మాట్లాడను: అమిత్‌షా

2లో

# బదులివ్వలేకే దుష్ప్రచారం

నా వ్యాఖ్యలను వక్రీకరించారు

కాంగ్రెస్‌పై అమిత్ షా ధ్వజం

ఆ పార్టీ ఫక్తు అంబేద్కర్ వ్యతిరేకి

ఆ వాస్తవాలను సభలోనే నిరూపించాం

ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలు

అంబేద్కర్‌ను కలలోనైనా అవమానించను.. ఆయన సిద్ధాంతాలనే ప్రచారం చేస్తున్నాం



న్యూఢిల్లీ: అంబేద్కర్‌పై రాజ్యసభలో తాను చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పూర్తిగా వక్రీకరించిందని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. తన వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు. "కాంగ్రెస్ పార్టీ ఫక్తు అంబేడ్కర్ వ్యతిరేకి. రాజ్యాంగ వ్యతిరేకి. రిజర్వేషన్ల వ్యతిరేకి. ఈ వాస్తవాలను రాజ్యాంగంపై చర్చ సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా నిరూపించాం. మేం లేవనెత్తిన అంశాలకు కాంగ్రెస్ వద్ద ఏ సమాధానమూ లేకపోయింది. అందుకే తీవ్ర అసహనంతో ఇలా తప్పుడు దారి ఎంచుకుంది.ప్రధాని వ్యాఖ్యలను కూడా ఇలాగే వక్రీకరిస్తోంది.

2లో



## ముంబై సముద్రతీరంలో పడవ ప్రమాదం

ముంబై సముద్రతీరంలో బుధవారం విషాద ఘటన చోటుచేసుకుంది. 'గేట్‌వే అఫ్ ఇండియా' నుంచి ప్రసిద్ధి చెందిన ఎలిఫెంటా దీవులకు ప్రయాణికులతో వెళ్తున్న నీల్‌కమల్ అనే పడవను నేవీకి చెందిన బోటుప్రయాణికులతో

# భూహక్కుల పరిరక్షణకే భూభారతి



భూభారతి చట్టాన్ని పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లోకి తెచ్చిన తర్వాత 2014కు ముందు సబ్ రిజిస్ట్రార్ల వద్ద ఉన్న రికార్డులను అప్‌డేట్ చేస్తాం. 2014కు ముందు ప్రభుత్వ భూములుగా రికార్డుల్లో ఉండి తర్వాత అన్యాక్రాంతమైన భూములను తిరిగి స్వాధీనం చేసుకొని పేదలకు పంచే విషయాన్ని పరిశీలిస్తున్నాం. ధరణి లోపాలను పూర్తిగా సవరించి, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చర్చించి కొత్త చట్టాన్ని రూపొందించాం.."

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**అన్ని వర్గాల సూచనలతో కొత్త చట్టం రూపకల్పన**

**శాసనసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

**లక్షల మందిని ఇబ్బందిపెట్టిన ధరణిని బంగాళాఖాతంలో కలిపాం**

**భవిష్యత్తులో భూవివాదాలకు తావు లేకుండా ఏర్పాటు**

**ధరణి తప్పులను భూభారతితో సరిదిద్దేలా ఏర్పాట్లు**

**2014 తర్వాత అన్యాక్రాంతంఅయిన ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకుంటాం**

**వాటిని తిరిగి పేదలకు పంచే అంశాన్ని పరిశీలిస్తున్నాం**

**ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిన అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు**

**భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టి, ముఖ్యాంశాలు వివరించిన మంత్రి**

హైదరాబాద్: సామాన్యుల భూహక్కుల పరిరక్షణే ధ్యేయంగా 'ఆర్వోఆర్ –భూభారతి' చట్టాన్ని రూపొందించామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో 49 ఏళ్ల క్రితం నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్ఓఆర్ చట్టం అద్భుతంగా పనిచేసిందని.. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏడేళ్ల పాటు కొనసాగిందని చెప్పారు. కానీ నాలుగు గోడల మధ్య అసంబద్ధంగా రూపొందించిన 'ధరణి'తో కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్టుగా పరిస్థితి తయారైందని విమర్శించారు. లక్షల మందిని నానా తిప్పలు పెట్టిన ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామన్న హామీని అమల్లోకి తెచ్చి... దాని స్థానంలో ప్రజల

(మిగతా 2వ పేజీలో)




# అదానీ.. ప్రధాని.. దేశం పరువు తీశారు

చలో రాజ్‌భవన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

అదానీని కాపాడేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారు

రాజ్‌భవన్‌కు సమీపంలో రోడ్డుపై బైఠాయించి నిరసన

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్లుగా దేశ ప్రతిష్టను పెంచిందని, కానీ అదానీ, ప్రధాని మోదీ కలిసి ప్రపంచం ముందు దేశం పరువు తీశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. అమెరికాకు సంబంధించిన సంస్థలకు అదానీ లంచాలు ఇచ్చారని ఆ దేశ విచారణ సంస్థలు నివేదిక ఇచ్చినా అదానీ అక్రమాలపై ప్రధానమంత్రి ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకల ఆరోపణలు, మణిపూర్ అల్లర్లపై కేంద్ర వైఖరికి నిరసనగా.. ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో బుధవారం

(మిగతా 2వ పేజీలో)

# భూహక్కుల పరిరక్షణకే భూభారతి

భూమి హక్కులను సంరక్షించే సరికొత్త భూభారతి చట్టాన్ని తెస్తున్నామని ప్రకటించారు. బుధవారం శాసనసభలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూభారతి బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ప్రసంగించారు. వివరాలు పొంగులేటి మాటల్లోనే...

"కొత్త చట్టంపై ఆగస్టు 2న ముసాయిదా ప్రవేశపెట్టాం. 40 రోజుల పాటు వెబ్‌సైట్‌లో ఉంచి, చర్చావేదికలు నిర్వహించి ప్రజాప్రతినిధులు, కవులు, మేధావులు, విశ్రాంత అధికారులు, సాధారణ ప్రజల సలహాలు, సూచనలు స్వీకరించి కొత్త చట్టాన్ని రూపొందించాం. మాజీ మంత్రి హరీశ్‌రావు వంటి వారు ఇచ్చిన సూచనలను కూడా పరిగణనలోకి తీసుకున్నాం. 18 రాష్ట్రాల్లోని ఆర్వోఆర్ చట్టాలను అధ్యయనం చేసి, ఉత్తమ విధానాలను కొత్త చట్టంలో పొందుపరిచాం.

**ధరణి తప్పులను భూభారతితో సరిదిద్దుతాం**

గత ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది మానసిక క్షోభకు గురయ్యారు. రవి అనే బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ సభ్యుడు నా వద్దకు వచ్చి.. 1,398 ఎకరాల భూములపై గిరిజనులు హక్కులు కోల్పోవాల్సి వచ్చిందని, ధరణిలో వాటిని అటవీ భూములుగా చూపారని వాపోయారు. వేలాది పుస్తకాలు చదివిన మేధావి తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో లక్షలాది కొత్త సమస్యలు తలెత్తాయి. మానవ సంబంధాలను సైతం ధరణి దెబ్బతీసింది. భూయజమానికి తెలియకుండానే భూమి చేతులు మారిపోయేలా చేసింది. గత చట్టంలోని తప్పులను అధ్యయనం చేసి భూ%-%భారతి ద్వారా సరిదిద్దేలా ఏర్పాట్లు చేశాం. ధరణి పోర్టల్ పార్టు%-%బీలో ఉన్న 18 లక్షల ఎకరాలకు పరిష్కారం లభిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోని ఆబాదీ/గ్రామకంఠం సమస్యలకు తెరపడుతుంది. భవిష్యత్తులో భూవివాదాలకు తావు లేకుండా ప్రత్యేక సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుంది. రిజిస్ట్రేషన్ దస్తావేజుల ద్వారా మ్యుటేషన్ జరిగేప్పుడు ఏవైనా తప్పులు జరిగితే అప్పీల్ చేసుకునే వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నాం. రిజిస్ట్రేషన్, ఆ వెంటనే మ్యుటేషన్ జరిగే వెసులుబాటు కల్పించటం ధరణిలో మెరుగైన అంశం. ఆ సమయంలో పొరపాట్లు జరిగితే కూడా సరిదిద్దే కొత్త ఏర్పాటుతో దాన్ని కొత్త చట్టంలో పొందుపరిచాం.

**ఆధార్ తరహాలో భూదార్..**

ఆధార్ నంబర్ తరహాలో 'భూదార్' నంబర్ తీసుకొస్తాం. ప్రతి రైతుకు ఒక కోడ్ ఇస్తాం. గతంలో రెవెన్యూ గ్రామాల్లో ఒక ఏడాదిలో జరిగిన భూలావాదేవీలను పొందుపరిచేందుకు నిర్వహించే జమాబందీని బీఆర్ఎస్ ప్రభుత్వం తొలగించింది. దానిని తిరిగి తీసుకొస్తున్నాం. రైతుల భూములకు సంబంధించిన ఫిర్యాదులపై అప్పీల్ చేసుకునేందుకు ప్రస్తుతం ఎలాంటి వ్యవస్థ లేదు. దీనికోసం గతంలో కొనసాగిన ల్యాండ్ ట్రిబ్యునల్స్‌ను పునరుద్ధరించనున్నాం. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తుల ఆక్రమణల నుంచి రక్షించేందుకు సీసీఎల్ఏ ద్వారా చర్యలు తీసుకోనున్నాం. గతంలో పట్టదారు పాస్‌బుక్‌లలో ఉన్న అనుభవదారులు, కాస్తుదారుల కాలం (నిలువు వరుస)ను పునరుద్ధరించాలని నిర్ణయించాం. ఆన్‌లైన్‌లో ధరణి తీసుకొచ్చిన తర్వాత భూములకు సంబంధించిన పాత రికార్డులు లేకుండా చేశారు. ఇకపై ఆన్‌లైన్‌తోపాటు మాన్యువల్ పహాణీలను నమోదుచేయాలని కొత్త చట్టంలో పొందుపరిచాం. ప్రభుత్వ భూములను ఉద్దేశపూర్వకంగానో, ప్రలోభాలకు లోనైగానీ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిన అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోనున్నాం.

**సులువుగా తెలుసుకునేలా భూముల వివరాలు**

గత ప్రభుత్వం ధరణిని 3 మాడ్యూల్స్‌తో ప్రారంభించి 33 మాడ్యూల్స్‌కు తీసుకొచ్చింది. తద్వారా పేద, చిన్నకారు రైతుల భూములు కనిపించని పరిస్థితి ఏర్పడింది. మేం భూభారతి ద్వారా 33 మాడ్యుల్స్ బదులు 6 మాడ్యుల్స్ తెస్తున్నాం. అలాగే గతంలో 32 కాలమ్స్ (నిలువు వరుసలు)లో ఉన్న పహాణీలను ఒకే కాలమ్‌లోకి తెచ్చారు. దీనిని భూభారతిలో 11 కాలమ్స్‌కు పెంచాం. ధరణి పోర్టల్‌లో సొంత భూమిని కూడా చూసుకునే వీలు లేకుండా దాచేవారు. భూభారతి ద్వారా ప్రపంచంలో ఎక్కడి నుంచైనా సర్వే నంబర్ల ఆధారంగా భూమి వివరాలు తెలుసుకోవచ్చు.." అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# ధరణి ముసుగులో వేలాది ఎకరాలు అన్యాక్రాంతం

**వాటి విలువ రూ.1.5 లక్షల కోట్లు ఉంటుంది**

**ప్రభుత్వ, ఇనాం, పడావు భూములు చేతులు మారాయి**

**వీటికి సంబంధించి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తాం**

**మీడియాతో చిట్‌చాట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



హైదరాబాద్: ధరణి ముసుగులో విలువైన ప్రభుత్వ, ఇనాం, పడావు, ఎవాక్యుయీ భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయని ప్రభుత్వం గుర్తించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. అన్యాక్రాంతమైన ఈ భూములను ఫోరెన్సిక్ ఆడిట్ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దాదాపు పదిహేను వేల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయని, చేతులు మారాయని తేలిందని.. కనిష్టంగా ఒక ఎకరా రూ. 10 కోట్లు అని అనుకున్నా వీటి విలువ దాదాపు రూ. 1.5 లక్షల కోట్లు ఉంటుందని చెప్పారు. బుధవారం శాసనసభలోని తన కార్యాలయంలో భట్టి మీడియాతో ముచ్చటించారు.

**10 వేల ఎకరాలు ధారాదత్తం చేశారు**

'అన్యాక్రాంతమైన భూములే కాకుండా అస్సైన్డ్ భూములను కూడా ప్రభుత్వం వెనక్కి తీసుకుంటే.. మళ్లీ ప్రభుత్వ అవసరాల కోసమే వినియోగించాలి. కానీ ఇబ్రహీంపట్నం మండలంలో పది వేల ఎకరాలను ధారాదత్తం చేశారు. గతంలో భూముల రిజిస్ట్రేషన్ అనంతరం రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మాత్రమే ఆ భూముల మ్యుటేషన్ జరిగి పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చేవి. కానీ ధరణి వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ కాగానే వెంటనే మ్యుటేషన్ అవడం, ధరణి పోర్టల్‌లో వేలిముద్రలు, ఫోటో రాగానే.. అక్కడికక్కడే ఇతరులకు విక్రయించడం వల్ల అసలు ఆ భూముల చరిత్ర తెలియకుండానే క్రయ విక్రయాలు, మ్యుటేషన్లు జరిగిపోయాయి. ఇనాం, పడావు, ఎవాక్యుయీ ప్రాపర్టీ, ప్రభుత్వ భూములను ధరణిలో ఎంట్రీ చేసే సమయంలోనే పేర్లు మారిపోయాయి. ఒకసారి ధరిణిలో ఎంటర్ అయ్యాక వాటిని మార్చే అవకాశం లేకుండా పోయింది. కొన్నింటిని కావాలనే పార్ట్ 'బీ'లో చేర్చారు. దీనిని అడ్డు పెట్టుకుని పెద్ద ఎత్తున భూములు చేతులు మారాయి. ధరణిలో ఒక్క భూ యజమాని పేరు మినహా కాస్తుదారులు/ అనుభవదారుల కాలమ్ లేకపోవడంతో ఇష్టానుసారం భూములు చేతులు మారాయి..'అని డిప్యూటీ సీఎం చెప్పారు.

**పార్ట్ 'బీ'భూముల్లోనే పెద్దయెత్తున దందా**

'ధరణికి ముందున్న రికార్డులను, ధరణిలోకి వచ్చిన తరువాత మారిన భూముల వివరాలను పరిశీలిస్తాం. పూర్తిస్థాయిలో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయి. భూములు మూడు, నాలుగు చేతులు మారినా..అవి ప్రభుత్వానికి చెందిన భూములు అని తేలితే స్వాధీనం చేసుకుంటాం. ప్రధానంగా పార్ట్ 'బీ'కింద పెట్టిన భూముల్లోనే ఈ దందా పెద్ద ఎత్తున సాగింది..'అని భట్టి అన్నారు.



## ముందస్తు అరెస్టులు అప్రజాస్వామ్యకం

**టిఆర్ఎస్వి ఓయూ శ్రీను నాయక్**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 18.... ఉస్మానియా యూనివర్సిటీలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ కృతజ్ఞత సభ నిర్వహిస్తున్న క్రమంలో బుధవారం సాయంత్రం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ ను ముందస్తు అరెస్టు చేశారు.బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నోటిఫికేషన్ జారీ చేసి, భర్తీ చేయబడిన ఉద్యోగాలకు కేవలం నియామక పత్రాలు అందించి తామే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నదని ఎద్దేవ చేశారు. ఓయూ లో కాంగ్రెస్ నిరుద్యోగ కృతజ్ఞత సభ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి నాయకులు యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కనిపించినా ముందస్తుగా అరెస్టు చేయడం దారుణం అన్నారు. అధికారంలో వచ్చిన మొదటి ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో యువ వికాసం పథకం లో భాగంగావిద్యార్థులకు ఐదు లక్షల విద్యా భరోసా కార్డు కల్పిస్తామని మోసపూరిత హామీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే తక్షణమే రెండు లక్షల ఉద్యోగాలను గుర్తించి, వాటికి నోటిఫికేషన్లు ప్రకటించి భర్తీ చేయాలని శ్రీను నాయక్ డిమాండ్ చేశారు.

# గురుకులాలపై మాటల యుద్ధం

**వసతులు, కలుషితాహార ఘటనలపై అసెంబ్లీలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్**

**పిల్లల ఆహారంలో తప్పు జరిగితే కఠిన చర్యలు..**

**ఆహార భద్రతా కమిటీలు, టాస్క్‌ఫోర్స్‌లు కోడిగుడ్డుకు 6 చొప్పున ఇవ్వాలని నిర్ణయం**

**విద్యా వ్యవస్థను గాడిన పెడుతున్నాం: సీతక్క.. గురుకులాల్లో చదవాలంటే భయపడుతున్నారు**

**ఈ ఏడాది 54 మంది పిల్లల మృతి: గంగుల.. ఇంకా యూనిఫాంలు ఇవ్వలేదు: హరీశ్**

హైదరాబాద్, డిసెంబరు 18 : అసెంబ్లీలో గురుకులాలు, పాఠశాలల్లో మౌలిక వసతులపై చర్చ సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం జరిగింది. గురుకులాల్లో చదవాలంటేనే పిల్లలు భయపడుతున్నారని బీఆర్ఎస్ విమర్శించగా.. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ విద్యా వ్యవస్థను విస్మరించి.. ఇప్పుడు రాజకీయం చేస్తోందని కాంగ్రెస్ మండిపడింది. గురుకులాల్లో కలుషితాహార ఘటనలపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ తప్పుపట్టగా... వాటి వెనుక కుట్రకోణం ఉందన్న అనుమానాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యక్తం చేశారు. గురుకులాలు, పాఠశాలలపై చర్చను ప్రారంభించిన మంత్రి సీతక్క.. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ఒక గాడిన పెట్టడానికి ప్రభుత్వం పట్టుదలతో పనిచేస్తోందంటూ చేపట్టిన వివిధ చర్యలను వివరించారు. పిల్లలకు పెట్టే ఆహారం విషయంలో తప్పు జరిగితే కఠిన చర్యలు తప్పవని ఆమె స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లు నాణ్యమైన ఆహార పదార్థాలు ఇవ్వకపోతే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. హాస్టళ్లలో వివిధ కారణాలతో విద్యార్థుల మరణాలు ఇప్పుడే సంభవించడం లేదని, అప్పట్లోనూ 62 మంది పిల్లలు చనిపోయారని, ఈ ఏడాది 26 మంది మరణించారని, ఈ మరణాలు బాధాకరమన్నారు. నాణ్యమైన ఆహారం అందించడానికి ఆహార భద్రతా కమిటీలు, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ల ఏర్పాటు చేశామన్నారు. తమ ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటే ప్రతిపక్షం మద్దతు ఇవ్వకపోగా బట్టకాల్చి మీద వేస్తోందన్నారు. తెలంగాణలో 650 గురుకులాలకు సొంత భవనాలు లేవని, అద్దె భవనాల్లో ఉండడంతో సమస్యలు వస్తున్నాయని చెప్పారు. నవంబరు వరకు వరకు మధ్యాహ్న భోజన పథకం బిల్లులు చెల్లించామని, ఇకపై గ్రీన్ చానల్ ద్వారా చెల్లిస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే డైట్, మెస్, కాస్మెటిక్ ఛార్జీలు పెంచామన్నారు. కోడిగుడ్డు ధరను రూ.5 నుంచి రూ.6కు పెంచాలని నిర్ణయించామన్నారు. సాధారణ పాఠశాలల్లో 10,006 పోస్టులు, గురుకులాల్లో 10,225 పోస్టులు భర్తీ చేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో కేటీఆర్ కుమారుడు ఒక పాఠశాల దగ్గరకు వెళ్లి ఆశ్చర్యపోయి 'ఇది పాఠశాలేనా' అని చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. చర్చ సందర్భంగా గంగుల మాట్లాడుతూ గురుకులాల్లో కలుషితాహార ఘటనలపై ఎందుకు విచారణ జరిపించడం లేదని ప్రశ్నించారు. కలుషితాహారం తిని చనిపోయిన విద్యార్థిని శైలజ మరణంపై విచారణ జరపాలని కోరారు. ఈ ఏడాది ఇప్పటివరకు 54 మంది గురుకుల విద్యార్థులు విషపూరిత ఆహారం వల్ల మరణించారని ఆరోపించారు. ఒకరు చనిపోయారని ఒక హీరోను అరెస్టు చేసిన సర్కారు.. ఈ మరణాలకు ఎవర్ని అరెస్టు చేయాలని ప్రశ్నించారు.

**ఇంకా యూనిఫాంలు ఇవ్వలేదు: హరీశ్**

ఇంకా అనేక పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాంలు ఇవ్వలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కోడిగుడ్ల బిల్లులు ఆరు నెలలుగా చెల్లించలేదన్నారు. ఈ ఏడాది హాస్టళ్లలో 54 మంది పిల్లలు చనిపోయారని, ఆయా కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన కోరారు. కాగా, బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో గురుకుల పాఠశాల్లో 1,425 మంది విద్యార్థులు కలుషితాహారంతో అస్వస్థతకు గురయ్యారని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయంలో ప్రారంభించిన గురుకులాల్లో 66 శాతం అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయన్నారు.

## సర్వేల్ గురుకులంలో ప్రిన్సిపాల్ నిర్వాకం

**::: కాలిన గాయాలతో విద్యార్థి**



సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 18:(వార్తమిర్రర్) : నారాయణపురం మండల కేంద్రంలోనీ సర్వేల్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం కారణంగా వంట మనుషులు లేక 8 తరగతి విద్యార్థితో పని చేయించడం వల్ల ( రాగి జావా) శరీరం మీద పడి గాయాల పాలయ్యాడు.ఈ నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకులు ఆందోజు శంకరాచారి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం తీరు పేరు గొప్ప,ఊరు దిబ్బ అన్న చందాన ఉందని అన్నారు.అంతేకాకుండా ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేసి,ఆ విద్యార్థికి మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని కోరారు.



## కాంగ్రెస్ పార్టీ చేపట్టిన చలో రాజభవన్ కు తరలి వెళ్లిన శ్రీరామ్ శివకుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 18...ఆదాని, మణిపూర్ అంశాలను నిరసిస్తూ టిపిసిసి ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజభవన్ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకుల తరలి వెళ్లారు. నెక్లెస్ రోడ్ ఇందిరాగాంధీ స్టాచ్యూ నుంచి రాజ్ భవన్ వరకు ఏఐసిసి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన ర్యాలీలో టీపీసీసీ ఓబీసీ చైర్మన్ వినయ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ పాల్గొన్నారు.



## ఓయూను సందర్శించిన ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ బెంగళూరు డివిజన్ ప్రోగ్రాం డైరెక్టర్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ డిసెంబర్ 18... ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ బెంగళూరు డివిజన్ ప్రోగ్రామ్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం తో సమావేశమై పలు అకడమిక్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ మాట్లాడుతూ... ఐసీసీఆర్ తో కలిసి పనిచేయటంతో పాటు సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని అన్నారు. ఇందుకోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఓయూ ఆఫీస్ ఆఫ్ ది ఇంటర్నేషనల్ అఫైర్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. విజయ.... ఐసీసీఆర్ విద్యార్థుల సమస్యలు, ఉపకారవేతనాల పొందటంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఐసిసిఆర్ డైరెక్టర్ దృష్టికి తెచ్చారు. అంతకు ముందు ఓయూ పరిపాలనా భవనంలోని సెనెట్ హాల్ లో వివిధ దేశాలకు చెందిన ఐసిసిఆర్ విద్యార్థులతో... డైరెక్టర్ ప్రదీప్ కుమార్ తో పాటు ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితెందర్ నాయక్ సమావేశమయ్యారు. ఆన్ లైన్ అడ్మిషన్లు, ఓయూ వెబ్ పోర్టల్ పై అవగాహన, అడ్మిషన్లకు నోటిఫికేషన్, ఐసిసిఆర్ విద్యార్థుల ఫిర్యాదుల సహా పలు సవాళ్లు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. పలు సమస్యలను ఈ సందర్భంగా పరిష్కరించే ప్రయత్నం చేశారు. భారత ఆతిద్యాన్ని, ఇక్కడి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని రిజిస్ట్రార్ విదేశీ విద్యార్థులకు సూచించారు. నాన్యమైన పరిశోధనల పై దృష్టి సారించాలని, తమ స్నేహితుల చదువులు, పరిశోధనలకు ఓయూ ను ఎంపిక చేసుకునేలా ప్రోత్సాహించాలని ఓ.ఎస్.డి కోరారు.

## లగచర్ల రైతులకు బెయిల్ మంజూరు.. బిఆర్ఎస్ నాయకుల పోరాట ఫలితమే

**::: మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 18 : లంగచర్ల రైతుల కేసులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, సహా 24 మంది రైతులకు నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది, బెయిల్ రావడం పై మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. బుధవారం రోజున పత్రిక విలేకరుల సమావేశంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ల కోసం రైతుల భూములను లకొనాలని చుసిన రాష్ట్ర ప్రభుత్వం తీరుపై రైతులు గట్టిగాఎదురించి పోరాటం చేసిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు,వారి పోరాటానికి బలాన్ని చేకూర్చి ధైర్యాన్ని నింపిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, బిఆర్ఎస్ లీగల్ టీం శ్రమ చాలాఉందని అన్నారు.ప్రభుత్వం రైతులను,ప్రతిపక్షలను అణిచివేయాలని చుస్తే అది వారి అవివేకమే అనిఅన్నారు..

# విద్యార్థిని మిస్సింగ్




## మలక్ పేట్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు

## 45 రోజులు గడిచిన కూడా పట్టించుకోని పోలీసులు

## స్టేషన్ ముందు పడిగాపులు కాస్తున్న తల్లితండ్రులు

మలక్పేట్ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)... డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సౌమ్య మిస్సింగ్ అయిన ఘటన మలక్ పేట్ పరిధిలో చోటు చేసుకుంది. ఇక వివరాల్లోకి వెళ్తే కోటి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ లో రెండవ సంవత్సరం చదువుతుంది. అక్టోబర్ 31 న, ఎల్బీనగర్ లోని చింతల్ కుంటలో తన మేనమామ ప్రహ్లాదు కు ఫోన్ చేసి సాయంత్రం ఇంటికి వస్తానని తెలిపింది. 6 గంటలకు ఒకసారి కాల్ చేసి వస్తున్నాను అని చెప్పి మలక్ పేట్ లోని బీసీ హాస్టల్ నుండి బయలు దేరింది. ఆరు దాటినా ఎంతకీ రాకపోవడంతో తన మేనమామ అమ్మాయి స్నేహితులకు, బందువులకు కాల్ చేసి సౌమ్య వచ్చిందా అనే సమాచారం తెలుసుకున్నారు. ఎక్కడ లేకపోవడంతో మరుసటి రోజు తల్లి తండ్రులు అలివేలు, ఆంజనేయులు ఊరు నుండి వచ్చి హాస్టల్ కు సంబందించిన వివరాలు అడగగా 31 వ తేదీన సాయంత్రమే వెళ్లిందని చెప్పారని అన్నారు. నవంబర్ ఒకటవ తేదీన మలక్ పేట్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. ఒక వ్యక్తి పై తల్లితండ్రులు అనుమానం వ్యక్తం చేయడంతో వాటి వివరాలను పోలీసులు నమోదు చేసుకున్నారు. నవంబర్ ఒకటి నుండి నేటి వరకు, అనుమానం ఉన్న వ్యక్తి కుటుంభం సభ్యులను విచారణ చేయకుండా దాదాపు 48 రోజులు కాలయాపన చేసారని తల్లితండ్రులు వాపోయారు. ఇన్ని రోజులు అయినా కూడా తన బిడ్డ ఆచూకీ తెలపకుండా ఎలాంటి సమాచారం అందించకుండా ఉండడం వల్ల తమ బిడ్డ బ్రతికి ఉందా ..? లేదా, అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని కంట తడి పెట్టుకున్నారు. పోలీసులు సరైన సమాధానం చెప్పకుండా మమ్ముల్ని తిప్పుతున్నారని వాపోయారు. తాము ఊర్లో కూలి పనులు చేసుకొని జీవనం సాగించే వాళ్ళం అని మాకు న్యాయం చేయండి అంటూ తల్లి తండ్రులు మరోసారి పోలీస్ స్టేషన్ వద్ద పడిగాపులు కాస్తున్నారు.

# మహిళలు,విద్యార్థినులపై వేదింపులకు పాల్పడితే కఠిన చర్యలు

## జిల్లా షి టీమ్ సిబ్బంది





మందమర్రి డిసెంబర్ 18: వార్త మిర్రర్ ప్రతినిధి : విద్యార్థినులు మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని షీ టీం సిబ్బంది హెచ్చరించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారక హబ్ లు ఆద్వర్యంలో పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షి టీమ్ సిబ్బంది మాట్లాడుతూ షీ టీం ప్రాముఖ్యత,నిర్వహించే విధులు, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు వాటి యొక్క పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, టీ సేఫ్ అప్లికేషన్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా పరిణామాలు, సైబర్ నేరాలు, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేసి మహిళలు, బాల బాలికలు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందిస్తు ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని కోరారు. షి టీం సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీటీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలనీ వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే షీ టీమ్ నెంబర్ కు తెలపాలని, షీ టీమ్ సిబ్బంది విద్యాసంస్థల వద్ద,రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్ లలో నిత్యం తిరుగుతూ నిఘా ఉంచుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షి టీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు శ్రావణ్ కుమార్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి,ప్రిన్సిపాల్ మంజుల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాసొమ్మును కార్పొరేట్లకు దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వం

## 6 గ్యారంటీలు కాంగ్రెస్ అమలు చేయాలి

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి




మిర్యాలగూడ , డిసెంబర్ 18:-( వార్తమిర్రర్) : ప్రజల సంపదను మోడీ ప్రభుత్వం కొల్లగొడుతున్నదని, కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం జరిగిన మిర్యాలగూడ మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూల నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారన్నారు. దేశంలోని మతోన్మాద శక్తులు, దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనారిటీ, మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయన్నారు. పెట్టుబడిదారులకు అనుకూల ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని బీజేపీని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైందని, 40 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్ ప్రాంతంలో ప్రమాదకర అల్లర్లు జరుగుతుంటే ప్రధానమంత్రి సందర్శించకపోవడం సరికాదన్నారు. రాష్ట్రాల హక్కులకు కేంద్ర ప్రభుత్వం హరిస్తుందని, నిధులు మంజూరు చేయటంలో పక్షపాత ధోరణి వ్యవహరిస్తుందని కేంద్ర ప్రభుత్వం మత ధోరణలు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజలను చైతన్య పరచడంలో సిపిఎం సభ్యులు ముందుండాలన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుల వారసత్వం కొనసాగించాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి, మంగారెడ్డి, చౌగానిసీతారాములు, మండల నాయకులు పిల్లుట్ల సైదులు, చనగాని సైదమ్మ, కందుకూరు రమేష్ బాబు, కన్నెకంటి రామకృష్ణ, పొదిల శ్రీనివాస్, కోట్ల శ్రీనివాస్రెడ్డి, గోవిందరెడ్డి, బొగ్గారపు కృష్ణయ్య, ఉన్నం వెంకటేశ్వర్లు, మట్టపల్లి వెంకటేశ్వర్లు, కాంతారెడ్డి, కోన్ రెడ్డి వెంకటరెడ్డి, జిల్లా నగేష్, మంగ, గూడా నాగేంద్ర ప్రసాద్, సువార్త, మర్రి పద్మలు పాల్గొన్నారు




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళకు కుట్టు మిషన్ అందజేత

దేవరకొండ డిసెంబర్ 18 వార్త మిర్రర్ : మహిళలు స్వయం శక్తితో మహిళా సార్ధికారతవైపు అడుగులు వేయాలని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. లయన్ ఎం జె ఎఫ్ పగిడిమర్రి శ్రీనివాసులు అలివేలు మంగ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణానికి చెందిన కండె పద్మకు కుట్టుమిషన్ అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వలంబన దిశగా అడుగులు వేయాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో టైలరింగ్లు కుటుంబానికి ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు డిజైన్లతో కూడిన బ్లౌజులకు ఆదరణ పెరుగుతుందని తెలిపారు. కుట్టు మిషను సద్వినియోగం చేసుకొని కుటుంబానికి పోషణగా రాణించాలని తెలిపారు. దాత పగిడిమర్రి శ్రీనివాస్ అలివేలు మంగలు మాట్లాడుతూ తన వివాహ వార్షికోత్సవం నీ పురస్కరించుకొని పేదరాలైనటువంటి మహిళకు అందించడం ద్వారా ఆ కుటుంబానికి బాసటగా నిలిచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సముద్రాల ప్రభాకర్, ఎం జె ఎఫ్ లయన్స్ గాజుల రాజేష్ ఉషారాణి, చీదెళ్ళ వెంకటేశ్వర్లు,నీలా బుచ్చయ్య, వనం శ్రీను, గుద్దేటి జంగయ్య, తిప్పర్తి రుక్మారెడ్డి , , లకుమారపు మల్లయ్య, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

## పాఠశాల సముదాయ సమావేశంలో జిల్లా సెక్టోరియల్ అధికారి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 18 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని అల్లీపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాయికల్ మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు వారి పాఠశాలల్లో నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమాల గురించి, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి, ఆదర్శ బోధనా పద్ధతుల గురించి చర్చించడం జరిగింది. మరియు బోధనోపకరణాలను తయారు చేసి ప్రదర్శించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని, అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యా బోధన అందుతుందని అన్నారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధనతో పాటు పాఠశాల నిర్వహణ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని మరియు విద్యార్థులందరూ కనీస సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రణాళికల ఆధారంగా బోధించాలని, విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు సకాలంలో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు మామిడాల శ్రీనివాస్, జిల్లా రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్, మండల రిసోర్స్ పర్సన్ ఉషకోల రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కర్కల్ పహాడ్‌లో

# స్వప్న మెడికల్‌షాప్‌ను ప్రారంభించిన దశరథ్ నాయక్

ఆమనగల్ డిసెంబర్ 18 వార్త మిర్రర్ : కర్కల్పహాడ్ లో ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా స్వప్న మెడికల్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజుల్లో సామాన్యులకు వైద్యం అనేది అందరి ద్రాక్షగా మారిందని, గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులను దృష్టిలో పెట్టుకొని వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లచ్చిరామ్ నాయక్ మాజీ సర్పంచ్ నాగమణి వెంకోబా సోనా శ్రీను నాయక్ నాయకులు రామ్ చందర్ యాదయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సదా సేవా ఆర్గనైజేషన్

# ఆద్వర్యంలో యాచకులకు దుప్పట్లు పంపిణీ



మందమర్రి డిసెంబర్ 18: వార్త మిర్రర్ ప్రతినిధి : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతుండ టంతో ప్రజలు చలికి గజ గజ వణుకుతున్నారు.చలి తీవ్ర తతో ప్రజలు ఇంటి నుండి బయటకు రావాలంటేనే వణికిపోతున్న పరిస్థితి నెలకొంది. చలి పెరిగిన నేపథ్యంలో యాచకులు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వీరి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారికి మేమున్నామంటూ పట్టణానికి చెందిన సదా సేవ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తమ వంతుగా చలితో ఇబ్బందులు పడుతున్న యాచకులకు వృద్ధులకు ప్రతిరోజు ఎదో ఒక చోట దుప్పట్లు పంపిణీ చేసి తమ ఊదారతను చాటుకుంటున్నారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సంగి సంతోష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా చలి తీవ్రత అధికంగా ఉందని సాయంత్రం 5 గంటల నుండి మరు నాడు ఉదయం 10 గంటల వరకు చలి తీవ్రత తగ్గకపోవడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే వణికిపోతు న్నారని ఆయన అన్నారు. ఇలాంటి భయంకరమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని బస్టాండ్, రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఉంటున్న వృద్ధులు,యాచకులకు తమ వంతు సహాయంగా దుప్పట్లు రగ్గులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు యాకుబ్ పాషా లు పాల్గొన్నారు.



## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్- జర్పుల రాధకృష్ణ

# మెమోరియల్ ట్రస్ట్ ల ఉచిత వైద్య శిబిరం

ఆమనగల్ డిసెంబర్ 18 : వార్త మిర్రర్ : ముద్విన్ గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం డా ఉప్పల అఖిల్,డా ఉప్పల అనిల్ & భావన ప్రారంభించి స్వయంగా 292 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏ సిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ ,కడ్తాల్ మండల మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ వైద్య శిభిరం సుర్ణావకాశం అలాగే ప్రైవేట్ దవాఖానలో వేలకు వేలు రూపాయలు చెల్లించాలి కానీ ఉప్పల వెంకటేష్ ఉచితంగా మందులు ఇవ్వడం గొప్ప అని కొనియాడారు అదేవిధంగా గ్రామస్థులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పొగాకు వినోద్,గ్రామ అధ్యక్షుడు రాజు,జంగయ్య, శంకరయ్య, వెంకట్ రెడ్డి,సతీష్,శ్రీను,యాదయ్య,వగ్గు మహేష్,శ్రీశైలం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల నిత్య అన్నప్రసాద వితరణ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 18 : శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో కార్యక్రమం నిర్వహించిన అమృతం లక్ష్మి వెంకటేష్ అమృతం మమత మహేష్ (పుట్టినారోజు) దంపతులు మరియు పబ్బు సాత్విక రాజు గౌడ్ కుమార్తెలు మధుమతి వసుమతి కుమారుడు స్వరూప్ గౌడ్ అన్నప్రసాదం నిర్వహించడం జరిగింది. వారికి కుటుంబానికి అష్ట ఐశ్వర్యాలు ఆయీరు ఆరోగ్యాలు ప్రసాదించాలి కోరుతూ అయ్యప్ప స్వామినీ మనసారా కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వాహకులు తొర్పునూరి నరసింహ గౌడ్,సన్నిధానం గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్,చెవగోని మహేష్ గౌడ్,సావ్వాజు మల్లేష్ చారి, కళ్లెం నాగరాజు గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్,చెరకు రాము గౌడ్,మారగోని గణేష్ గౌడ్,పాశం భరత్, పబ్బు శ్రీకాంత్ గౌడ్,మలిగె రవి,పోల్దదాస్ రాజు, అమృతం మహేష్,జోర్కే నగేష్, ఉష్కా గుల శ్రీశైలం గౌడ్,దేశగోని రాజు,మేకల అనిల్, సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్,చెరకు రాకేష్ గౌడ్, మార్గం శేఖర్, మోహన్ కృష్ణ,మాదగోని స్వామి, కట్టా యాదగిరి, ఆందోజు సన్నిద్ చారి, బాలగొని శ్రీకాంత్, శ్రవణ్, బోసు, తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం, యాసంగి పంటలకు ఒకేసారి రైతుభరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలి

## సబ్ కలెక్టర్ అమిత్ కు రైతు సంఘం వినతి పత్రం



మిర్యాలగూడ , డిసెంబర్ 18:-( వార్త మిర్రర్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం, యాసంగి పంటలకు తక్షణమే రైతుబంధు నిధులను ఒకేసారి విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మిర్యాలగూడ పట్టణం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కి పై డిమాండ్ పై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఎన్నికల ముందు ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ రైతులందరికి అమలు కాలేదని ఇంకా 40శాతం రైతులు రుణమాఫీ వస్తుందా రాదా అని ఆందోళనలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. రైతుబంధు పేరు మార్చి ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా వానకాలం ఏసంగి పంటలకు అమలు కాక రైతాంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నదని పెట్టుబడి లేక రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని దానివలన రైతాంగం వ్యవసాయానికి పెట్టుబడుల కొరకు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తెచ్చి నష్టపోవుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేయాలని, వాన కాలం యాసంగి పంటకు ఒకేసారి రైతు భరోసా నిధులు విడుదల చేయాలని లేకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాగిరెడ్డి మంగారెడ్డి, కల్లుగీత సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, సిఐటియు జిల్లా నాయకులు మల్లు గౌతంరెడ్డి, రైతు సంఘం మిర్యాలగూడ మండల అధ్యక్షులు పి.గోవింద్రెడ్డి, రైతు సంఘం మిర్యాలగూడ మండల కార్యదర్శి కోట్ల శ్రీనివాసరెడ్డి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గోలి వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, పాల్ కార్యక్రమంలో కందుకూరి రమేష్, చనగాని సైదమ్మ, బొగ్గారపు కృష్ణయ్య, కన్నకంటి రామకృష్ణ, కాంతరెడ్డి, పొదిళ్ల శ్రీనివాస్, కోన్రెడ్డి వెంకటరెడ్డి, మట్టపల్లి వెంకటేశ్వర్లు, సైదులు ధరవత్ మంగ, జిల్లా నగేష్, మర్రి పద్మ, రవి పాల్గొన్నారు





# అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 18 : శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప 18 వ పదునెట్టంబడి మహా పడిపూజను కందుల యాదయ్య గురు స్వామి - అండలు కుమారుడు నరేష్ నిర్వహించారు ఈ మహా పడిపూజను బొబ్బిళ్ళ మురళి గురుస్వామి గారి కర కమలంలచే పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి గారు మాట్లాడుతూ శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి వారి 18వ శబరి యాత్ర చేయడం సామాన్య మానవులకు సాధ్యమయ్యే పని కాదు శ్రీధర్మశాస్త్ర హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉంటేనే సాధ్యమని అన్నారు ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడుస్తూ ప్రజల పట్ల ప్రతి జీవి పట్ల ప్రేమానురాగాలు అందిస్తూ మళ్లీ తప్పులు చేయకుండా జీవనం గడపాలని కోరినారు.

మహా పడిపూజ చేసిన కందుల యాదయ్య గౌడ్ గురుస్వామి గారు మాట్లాడుతూ 36 సంవత్సరాల క్రితం మొదటిసారి అయ్యప్ప మాల వేసుకున్నాను నా 18వ శబరి యాత్ర పూర్తి కావడానికి నాకు 36 సంవత్సరాలు పట్టింది అయ్యప్ప స్వామి ఆగ్రహం లేనిదే ఇది నాకు సాధ్యం కాలేదు.చౌటుప్పల అయ్యప్ప దేవాలయంలో 18వ పదినెట్టాంబడి పూజ చేసుకోవడం నా అదృష్టం అయ్యప్ప నామం శరణమయ్యప్ప అని అయ్యప్పనామస్మరణ చేయకపోతే శబరిమల అయ్యప్ప స్వామి దర్శన భాగ్యం కలగదు ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా అయ్యప్ప మాల వేసుకోవాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో దేవాలయం ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, గురుస్వాములు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు,అంతటి రాము గౌడ్, సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్,కందుల వెంకటేశం, నల్లంకి శ్రీనివాస్ గౌడ్, శేఖర్ గౌడ్, కామిశెట్టి శ్రీనివాస్ గుప్తా, చిదుగుళ్ల లింగస్వామి,పిల్లి శేఖర్, కుంటల శశికాంత్, ఉస్కగుల నాగరాజుగౌడ్,బోరెం దయాకర్ రెడ్డి, దేప అనిల్, పల్సం రాజేష్ గౌడ్, పాశం కృష్ణ, శ్రీశైలం యాదవ్, కొలను రాందాస్,దోర్నాల పాండు, కదారి నరసింహ, తదితరులు పాల్గొన్నారు..

# హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు. సిపిఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి: డాక్టర్ జయప్రకాష్ నారాయణ

వార్త మిర్రర్ శంషాబాద్ : హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు. సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి అని డాక్టర్ జయప్రకాష్ నారాయణ సీపీఆర్ అంటే ఏమిటి? ఎలా చేయాలి? గుండెపోటు బాధితుల ప్రాణాలు ఎలా కాపాడుతుంది? అనే అవగాహన కార్యక్రమాన్ని బేసిక్ లైఫ్ స్టైల్ సపోర్టింగ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు బుధవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ జయప్రకాష్ నారాయణ, శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు సిపిఆర్ ఎలా చేయాలి అనే అవగాహన కార్యక్రమంలో డాక్టర్లు మాట్లాడుతూ కొన్ని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. గుండెపోటు.. ప్రస్తుత పరిస్థితుల్లో జనాలు ఎక్కువగా ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్య.ఈ మధ్య కాలంలో గుండెపోటు కేసులు విపరీతంగా పెరిగిపోయాయి. చిన్న, పెద్ద అనే తేడా లేదు.. ఎలాంటి జబ్బులు లేకుండా ఆరోగ్యంగా ఉన్న వారు సైతం గుండెపోటు బారిన పడుతున్నారు. సడెన్ గా హార్ట్ ఎటాక్ తో కుప్పకూలిపోతున్నారు. చికిత్స అందించడం ఏ మాత్రం ఆలస్యం అయినా ప్రాణాలు గాల్లో కలిసిపోతాయి. ఇలాంటి పరిస్థితుల్లో గుండెపోటు బాధితులను కాపాడేందుకు ఉన్న తక్షణ మార్గం సీపీఆర్. ఈ అత్యవసర చికిత్స ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడేందుకు ఎక్కువగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. సీపీఆర్‌లో ప్రధానంగా 3 అంశాలు ఉంటాయని అవే చెస్ట్ కంప్రెషన్స్, ఎయిర్‌వే పేటెన్సీ, బ్రీతింగ్.స్పృహ కోల్పోయిన వ్యక్తి రెండు భుజాలను పట్టుకుని ఊపుతూ లేపే ప్రయత్నం చేయాలి. అప్పటికీ లేవకపోతే, గొంతు దగ్గర చేతి వేళ్లతో పల్స్ కోసం చూడాలి. అదీ




తెలియకపోతే ఊపిరి తీసుకుంటున్నారా? లేదా? గమనించాలి. ఊపిరి తీసుకోవడం లేదని నిర్ధారణ అయితే ఆ వ్యక్తికి గాలి ఆడేలా చూడాలి. ఒంటి మీదున్న దుస్తులు బిగుతుగా ఉంటే లూజ్ చేయాలి. ఇలా చేసినట్లయితే హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోయే స్థితిలో ఉన్న వ్యక్తులను కూడా బ్రతికించవచ్చని డాక్టర్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు మేకల వెంకటేష్, స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్‌లో మహిళా సమ్మేళనం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 18 : సామాజిక సమరసాత వేదిక కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో లోకమాత అహల్యా బాయ్ హోల్కర్ 300 వ జయంతి ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 17 మంగళ వారం మహిళా సమ్మేళనం కార్యక్రమం కోదండ రామాల యం, సప్తగిరి కాలనీ కరీంనగర్ లో నిర్వహించడం జరి గింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మహిళా వక్తలు మాట్లాడుతూ లోక మాత అహిల్యా బాయి హోల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని లోక మాత అహిల్యా బాయి హోల్కర్ మూడు వందల సంవ త్సరాల క్రితం 1725 లో మహారాష్ట్ర లోని చౌండి అనే గ్రా మంలో మేకలు గొర్రెలు మేపుకునే సామాన్య కుటుంబంలో జన్మించారనీ, చిన్న తనం నుంచే ఆధ్యాత్మిక ధార్మిక చింతన కలిగి ఉండేది. ఆ గ్రామంలో ఉన్న శివాలయానికి ప్రతి నిత్యం వెళ్లి పూజలు, భోజన గీతాలు ఆరాధించేవారు. ఆనాటి ఇండోర్ మహా రాజు మలహర్ రావు ఈమె గురించి తెలుసు కొని తన కుమారుడైన కండేరావుతో వివాహం జరిపించారు. వారు ఈమెకు విద్యా బోధనతో పాటు యుద్ధ విద్యలు, రాజ్య పరిపాలన మెలుకువలు నేర్పించారు. దురదృష్టవశాత్తు కుటుంబ సభ్యులందరూ ఒకరి తర్వాత ఒకరు మరణించిన కారణంగా ఆమె రాజ్యపాలన బాధ్యతలు చేపట్టి 33 సంవత్స



రాలు సమర్ధవంతంగా రాజ్య పాలన అందించారు. రాజ్యాన్ని ఆర్థికంగా, ధార్మికంగా, సాంకేతికంగ, సాంస్కృతికంగా, రక్షణ పరంగా తీర్చి దిద్దారు. మహిళా సాధికారతకు, రైతులు, చేనేత కార్మికులకు, గిరిజన భిల్లుల అభ్యున్నతికి విశేష కృషి చేశారు. మన దేశ వ్యాప్తంగా వందకు పైగా దేవాలయాలను నిర్మించారు. ఆమె స్వ పర బేధం లేకుండా సమ న్యాయం పాటించే వారు. ఆమేను లోకమాత, రాజమాత, పుణ్యశ్లోకె, న్యాయప్రియ, ప్రాతః స్మరణీయ అనే బిరుదులతో కొనియాడారు. ఆమె 70 సంవత్సరాలు జీవించి 1795 లో శివైక్యం చెందారు. ఆమె జీవిత చరిత్ర మన పాఠ్యపుస్తకాల్లో లేకపోవడం శోచనీయం. ఆమె వైభవోపేతమైన చరిత్రను దేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ తెలియజేయాలనే సంకల్పంతో సామాజిక సమరసతా వేదిక అధ్వర్యంలో ఆమె త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలను ఈ సంవత్సరమంతా జరుపుతున్నదని తెలిపారు. శ్రీ అప్పాల ప్రసాద్ జి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుల్లూరి రామారావు, జిల్లా మహిళా కో కన్వీనర్ రావుల రమాదేవి, రాష్ట్ర మహిళా కో కన్వీనర్ కుమారి సంధ్య, సేవికా సమితి కార్యవాహిక కామరపు మంజుల, శ్రీమతి నాగలక్ష్మి, జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కనికరము లచ్చన్న , జిల్లా ప్రధాన కార్యదర్శి దావు సంతోష్ కుమార్, దాదాపు 150 మంది పైగా మహిళలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

మిర్యాలగూడ డిసెంబర్ 18:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ము మ్మరంగా సాగుతున్నాయన్నారు. సర్వే చేసే ఉద్యోగులు నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరామన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యునిగా గోశిక కరుణాకర్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 18 : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభలు చౌటుప్పల పట్టణంలో 15 16 17 తేదీలలో నిర్వహించుకోవడం జరిగింది 16 17 తేదీలలో ఎస్ ఏం రెడ్డి ఫంక్షన్ హాల్ నందు మహాసభలు నిర్వహించుకుని జిల్లాల విభజన తరువాత యాదాద్రి భువనగిరి జిల్లాగా ఏర్పడి మూడవ మహాసభను నిర్వహించుకొని జిల్లాలోని అనేక సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ మహాసభలో చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శిగా కొనసాగుతున్న గోశిక కరుణాకర్ ని జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా గోశిక కరుణాకర్ మాట్లాడుతూ 20 సంవత్సరాల తరువాత చౌటుప్పల్ పట్టణంలో జిల్లా మహాసభలు నిర్వహించడం గొప్ప బహిరంగ సభ చేసుకోవడం మాకు పోరాట స్ఫూర్తిని నింపినయని అన్నారు. ఈ మహాసభలలో జిల్లా కమిటీ సభ్యులుగా ఎంపిక చేయడం వలన ఇంకా మరింత పోరాట పట్టిన తోటి పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యలపై పోరాటానికి తోడుపాటవుతుందని అన్నారు..



## చదువుతోపాటు క్రీడలూ అవసరమే

### జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు-ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి డిసెంబర్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం స్పోర్ట్స్ మీట్ లో బాగా కల్వకుర్తి మీని స్టేడియంలో కబడ్డీ మరియు స్టేటిక్స్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిం చాలని ఎంతోమంది క్రీడల ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చుర్లా జనార్దన్ రెడ్డి అదే విధంగా స్థానిక మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ స్థానిక ఎస్ ఐ మాధవ రెడ్డి, సి ఐ నాగార్జున సాగర్,మున్సిపల్ కమిషనర్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, ఊర్కొండ మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు,జనరల్ సెక్రెటరీ యాదయ్య,తో పాటు వివిధ పార్టీల రాజకీయ నాయకులు క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



## కీ.శే దోశర్ల సత్యనారాయణ సాగర్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన కీ,శే దోశర్ల సత్యనారాయణ సాగర్ గారి దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగడ సా నుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, అందే యాదయ్య యాదవ్, చిలువేరు అంజయ్య, బాకారం గణేష్, చిలుకూరి శీను,యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు, బల్గురి శివ, బిజెపి నాయకులు నేర్లకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 18 : ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పట్టబద్రుల ఎమ్మెల్సీ పెద్దలు జీవన్ రెడ్డి కృషి వలన మైతాపూర్ గ్రామానికి చెందిన పంచతి రాజన్నకు 32,000, బొమ్మేన రాజశేఖర్ కు 16,000,పారువెల్లి మానసకు 17,500ం22,500, జిల్లెల్ల బుచ్చవ్వ కు 25,000, పెద్దోళ్ళ శ్రీహిత (బాపురెడ్డి) కు 50,000, దుంపేట సంధ్యా (మల్లేష్) కు 56,000 కు రూపాయలు మొత్తంగా ఆరుగురికి 2 లక్షల 19 వేలు మంజూరు అవగా చెక్కులు ఈరోజు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గోపీ రాజరెడ్డి, తలారి రాజేష్, పాలడుగు నరసింహరెడ్డి, నెమిల్ల స్వామిరెడ్డి, కొల్ల బుచ్చిరెడ్డి, బొమ్మేన బాబు, వంగ మల్లయ్య, లింగంపల్లి లక్ష్మణ్, నెమిల్ల నారాయణ, కుర్మ జైపాల్, పోచయ్య, మల్లయ్య, గంగన్న, రాయమల్లు, చిన్న గం తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ




దేవరకొండ డిసెంబర్ 18 వార్త మిర్రర్ : లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ వారి ఆధ్వర్యంలో సహస్ర క్లబ్ సెక్రటరీ పగిడిమర్రి అలివేలుమంగ-శ్రీనయ్య ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా దేవరకొండ పట్టణంలో బుధవారం నాడు స్థానిక వృద్ధ ఆశ్రమంలో పగిడిమర్రి అలివేలుమంగా శ్రీనయ్యలు వృద్ధ మాతలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర క్లబ్ ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ సహస్ర సెక్రటరీ పగిడిమర్రి అలివేలు మంగ -శ్రీనయ్యలకు సహస్ర క్లబ్ తరఫున వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో వివాహం ఒక పండుగని ఆ పండుగ రోజు అమ్మానాన్నలతో సమానులైన వృద్ధమాతల ఆశ్రమంలో వివాహ వార్షికోత్సవం జరుపుకోవడం గొప్ప విషయమని ఆమె తెలియజేశారు. అంతేకాకుండా వివాహ వార్షికోత్సవ సందర్భంగా వృద్ధాశ్రమంలో బుద్ధ మాతలకు పండ్లు అందజేయడం కూడా మంచి విషయం మరి ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డిసి వనం శ్రీనివాస్ చిట్టెమ్మ వృద్ధాశ్రమం మేనేజర్ పగిడిమర్రి జానకి శిరందాసు సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

## స్వాగతం పలికిన మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్




శంషాబాద్ వార్త మిర్రర్ : శంషాబాద్ మండల్ నర్కుడ గ్రామంలోని అమ్మపల్లి దేవస్థానంలో 41రోజులు నిష్టగా అయ్యప్ప స్వామి మాల ధారణ ధరించి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజ నిర్వహించి శేఖర్ చారి గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం,శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములకు శుభాకాంక్షలు తెలిపి శబరిమల యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని ఇంటికి చేరుకోవాలని స్వాములకు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ మల్కారం పిఏసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్ విచ్చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నర్కుడ మాజీ ఉప సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్,బుర్కుంట సంజీవ్ గురుస్వామి,తొంట అశోక్,నాగేశ్ స్వామి,మహేష్ యాదవ్,డీజే మహేష్ స్వామి,ప్రవీణ్ స్వామి, జంగయ్య స్వామి,సురేష్ బాబు,కృష్ణ ముదిరాజ్,ప్రణయ్,రాజేష్ యాదవ్,శ్రీశైల ముదిరాజ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడు గోమ్ము మండల సమాచార హక్కు ప్రచార సమితి నూతన కమిటీ

## ప్రధాన కార్యదర్శిగా వరికుప్పల ఆంజనేయులు, మండల అధ్యక్షులుగా హరీష్ కుమార్‌లు నియామకం





నేరేడు గోమ్ము డిసెంబర్ 18 వార్త మిర్రర్ : నేరేడు గోమ్ము మండల సమాచార హక్కు ప్రచార సమితి ప్రధాన కార్యదర్శిగా వరికుప్పల ఆంజనేయులు, మండల అధ్యక్షులుగా హరీష్ కుమార్ ను నియమిస్తున్నట్లు నియామక పత్రాలను రాష్ట్ర అధ్యక్షులు కాట్రావత్ రాజు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన ప్రధాన కార్యదర్శి వరికుప్పల ఆంజనేయులు మండల అధ్యక్షులు హరీష్ కుమార్ లు మాట్లాడుతూ గ్రామాలలో మండల కేంద్రంలో సమాచార హక్కు చట్టం -2005 పై ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. సమాచార హక్కు అందరి నైతిక బాధ్యత అని దానిని ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యో గి విస్మరించడానికి వీళ్లు లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గణేష్ నాయక్ సురేష్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో వెట్టి చాకిరా దళితరత్న. డా.బుర్రి వెంకన్న

## ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి

దేవరకొండ డిసెంబర్ 18 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గం లోని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నియోజకవర్గ ఆఫీసులో నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు ఆధ్వర్యంలో జరిగినటువంటి విలేకరుల సమావేశంలో భువనగిరి జిల్లాలోని నారాయణపురం మండలంలోని సర్వే ల్ గురుకుల పాఠశాలలో వంట చేసి పని మనుషులు తక్కువ ఉన్న కారణంగావిద్యార్థి చేత పని చేయించడం చాలా దుర్మార్గమైన చర్యని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డాక్టర్ బుర్రి వెంకన్న తీవ్రస్థాయిలో మండిపడ్డారు ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా కానీ గురుకురాల హాస్టల్స్లో ఏదో రకమైన ఘటనలు మళ్లీమళ్లీ పునరావతం.ఆ తున్నందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలైనటువంటి విద్యార్థులు విద్యార్థును లు అధిక శాతం హాస్టల్స్ లో విద్యాబోధన చేస్తుంటారు కానీ కొన్ని హాస్టల్స్లో ఇటీవల కాలంలో ఫుడ్ పాయిజన్ కాగా ఈరోజు నారాయణపురం సర్వేలు గురుకులాల పాఠశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యమాని విద్యార్థుల చేత పనిచేసినందుకు కాలుతున్నటువంటిరావి జావా కాలు పై పడటం రెండు కాళ్లు పై చర్మం ఊడిపోయేలా కాలిపోవడం చాలా బాధాకరమని తక్షణమే ఆ విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి తక్షణమే.ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని మళ్లీ గురుకులాల విద్యాలయాల్లో హాస్టల్స్ లో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చూడాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం పైన ఉందని ఆల్ ఇండియా సమతా సైనిక రాష్ట్ర కమిటీ పక్షాన విజ్ఞప్తి తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నల్గొండ జిల్లా కన్వీనర్ దళిత రత్న మదిమడుగు బిక్షపతి డివిజన్ నాయకులు మద్దిమడుగు నరేందర్ కందల వెంకన్న తదితర సభ్యులు పాల్గొన్నారు.




# లంగచర్ల రైతులకు బెయిల్ మంజూరు.. బిఆర్ఎస్ నాయకుల పోరాట ఫలితమే

## ::: బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : లంగచర్ల రైతుల కేసులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, సహా 24 మంది రైతులకు నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది, బెయిల్ రావడం పై బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేసారు బుధవారం వార్త మిర్రర్ ప్రతినిధితో ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ. కార్పొరేట్ల కోసం రైతుల భూములను లకొనాలని చుసిన రాష్ట్ర ప్రభుత్వం తీరుపై రైతులు గట్టిగా ఎదురించి పోరాటం చేసిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు,వారి పోరాటానికి బలాన్ని చేకూర్చి ధైర్యాన్ని నింపిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మరియు బిఆర్ఎస్ లీగల్ టీం శ్రమ చాలాఉందని అన్నారు. ప్రభుత్వం రైతులను,ప్రతిపక్షలను అణిచివేయాలని చుస్తే అది వారి అవివివేకమే అని అన్నారు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్




# సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరహార దీక్షలు

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 18:( వార్త మిర్రర్) : నారాయణపురం మండల కేంద్రంలోని సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష సందర్భంగా రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర నాయకుడు సికిలామెట్ల శ్రవణ్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి అని రెగ్యులరైజ్ చేసేంత వరకు తక్షణంగా మినిమం టైం స్కేల్ చేయాలి,ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి అని ఇట్టి డిమాండ్ల పై ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచాల దశరథ ,నరసింహ, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పోరాటం ఫలించింది

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్



శంషాబాద్ వార్త మిర్రర్ : లాగచర్ల రైతుల కేసులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, సహా 24 మంది రైతులకు నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది, బెయిల్ రావడం పై బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులూ మంచర్ల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేసారు బుధవారం వార్త మిర్రర్ ప్రతినిధితో శ్రీనివాస్ మాట్లాడుతూ... కార్పొరేట్ల కోసం రైతుల భూములను లకొనాలని చుసిన రాష్ట్ర ప్రభుత్వం తీరుపై రైతులు గట్టిగా ఎదురించి పోరాటం చేసిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు,వారి పోరా టానికి బలాన్ని చేకూర్చి ధైర్యాన్ని నింపిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మరియు బిఆర్ఎస్ లీగల్ టీం శ్రమ చాలాఉందని అన్నారు ప్రభుత్వం రైతులను, ప్రతిపక్షలను అణిచివేయాలని చుస్తే అది వారి అవివివేకమే అని అన్నారు.



# గుండురి నర్సమ్మ మృతి దేహానికి నివాళులర్పించిన మాజీఎమ్మెల్యే రవీంద్ర కుమార్


దేవరకొండ డిసెంబర్ 18 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన గుండురి రామచంద్రం తల్లి గుండురి నర్సమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం తాటికోల్ గ్రామంలో గుండురి నర్సమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్,సయ్యద్, తదితరులు ఉన్నారు.



# చలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి

ఎల్బీనగర్ 17, డిసెంబర్ : అదానీ వ్యవహారంపై మణిపూర్ అంశాలపై కేంద్రం స్పందించాలని ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం నుండి నిర్వహించిన చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంఎల్సీలతో పాటు కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# రాయికల్లో వైభంగా అయ్యప్ప పడిపూజ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 18 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో బుధవారం రాత్రి అయ్యప్ప మహా పడిపూజ కన్నుల పండుగ నిర్వహించారు... కేరళ నుంచి వచ్చిన పీఎం మనోజ్ ఎంబ్రాంత్రి ఆధ్వర్యంలో మహా పడిపూజ ను వైభవంగా నిర్వహించారు... అనంతరం స్వాములకు భక్తులకు అల్పాహారం అందజేశారు.. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్పర్సన్ గంద్ర రమాదేవి, మాజీ ఎంపీపీ పడాల పూర్ణిమ తిరుపతి, సాయట్రస్టు చైర్పర్సన్ నివేదిత కృష్ణారావు, వైస్ చైర్మన్ హిమవంతరావు, అర్చకులు మునుగోటి సత్యనారాయణ శర్మ, సాయి సుధీర్ శర్మ, సంతోష్, గురు స్వాములు తదితరులు ఉన్నారు.



# మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 18 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో మున్నూరు కాపు సంఘ భవనానికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అరవింద్ ఎంపీ ఫండ్స్ మంజూరు కాగా ఈరోజు సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షులు అన్నవేని వేణు, మండల ప్రధాన కార్యదర్శి తీపి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, పిఎస్ సిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, కొల శంకర్, బందరి సాయి రాజు మరియు మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, స్థానిక బూత్ అధ్యక్షులు, మండల పదాధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో జరీనా పారామెడికల్ కళాశాలలో ఫ్రెషర్స్ డే సంబరాలు






దేవరకొండ డిసెంబర్ 18 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో స్థానిక పీపీఆర్ ఫంక్షన్ హాల్ లో బుధవారం నాడు పట్టణంలోని జరీనా పారామెడికల్ కళాశాల ఫ్రెషర్స్ డే సంబ రాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఫ్రెషర్స్ డే సందర్భంగా కళాశాల బృందం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు తమ ఆటపాటలతో అందరిని అలరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా జరీనా పారామెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చదివే మొదటి మెట్టు అని విద్య ద్వారానే బంగారు భవిష్యత్తు కు బాటపడుతుందని వారు తెలిపారు. విద్యార్థులు విద్యను నిర్లక్ష్యం చేయవద్దని విద్య పట్ల ఆసక్తితో ముందుకెళ్లాలని విద్య ద్వారానే విద్యార్థులు తమ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సమాజాభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రస్తుత బోర్డు గోవర్ధనలో పారామెడికల్ లాంటి కోర్సులలో విద్యను అభ్యసించి ఉద్యోగ అవకాశాలు పొందాలంటే పారామెడికల్ స్థాయిలో తీసుకునే నిర్ణయాలే ముఖ్యమని అవే వారి జీవిత గమ్యాలకు సంకేతాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందాన్ని విద్యార్థులు శాలువాలతో సత్కరించి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. డైరెక్టర్ వెంకటేశం గాయత్రి ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కస్న నాయక్ అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాతృదేవోభవ అనాధాశ్రమం ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణి

## మాతృ దేవోభవ సంస్థ అధినేత గట్టు గిరి





సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 18:( వార్త మిర్రర్ ) నారాయణపురం మండలంలోని జనగాం గ్రామంలో మాతృదేవోభవ అనాధ ఆశ్రమం నిర్వాహకులు గట్టు గిరి ఆధ్వర్యంలో 150 మంది వృద్దులకు దుపట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలికాలంలో వృద్ధులు మానసిక వికలాంగులు ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని గమనించుకొని దుప్పట్లను ఇవ్వడం జరిగిందని తెలిపారు, నిరుపేదలకు కూడా మాలాంటి వారి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎలాంటి ఇబ్బందులు ఉన్న మాకు సమాచారాన్ని ఇస్తే సహాయానికి ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్, కానుగుల వెంకటయ్య, బోద్రగోని శివ,బోద్రగోని అశోక్,బోద్రగోని రవి,తదితరులు పాల్గొన్నారు.

# తమ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసిన సచివాలయ ఉద్యోగులు!



విశాఖపట్నం వార్త మిర్రర్ : దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న తమ సమస్యల పరిష్కారం కోసం సచివాలయ ఉద్యోగులంతా వివిధ ఉద్యోగ సంఘాల నాయకులతో జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి, విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబును కలిశారు. వారంతా తమ సమస్యలను ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మానవ వనరుల మంత్రి నారా లోకేష్ గారి దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారం కోసం గట్టిగా కృషి చెయ్యాలని అభ్యర్థించారు. వారి ఆదేశాల ప్రకారం రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం పనిచేయడానికి తాము ఎప్పుడూ ముందు ఉంటామన్నారు. ఉద్యోగుల ఆఫీసు పనివేళలు ఖచ్చితంగా అమలు చేసి సాధారణ సెలవులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, తమకు సర్వీస్ రూల్స్ ను ఇంప్లిమెంట్ చేయాలని కోరారు. తమపై ఉన్న విపరీతమైన పని ఒత్తిడిని, పై అధికారుల వేదింపులు తగ్గించాలని కోరారు. నిత్యం పెరుగుతున్న నిత్యావసరాల ధరల దృష్ట్యా తమకు వస్తున్న రూ.30 వేల జీతంతో బ్రతకడం చాలా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయంగా రావలసిన మూడు నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇచ్చి జూనియర్ అసిస్టెంట్ పే స్కేలు అమలు చేయాలని కోరారు. లక్షా 23 వేల పైచిలుకు ఉద్యోగులు వారి యొక్క కుటుంబాలతో సహా కూటమి ప్రభుత్వం తమకు మంచి చేస్తుందని వేయికళ్లతో ఎదురుచూస్తున్నా మన్నారు. వారి సమస్యల నన్నింటిని సావధానంగా విన్న ఎమ్మెల్యే ఆయా సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లి వాటి సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెఎసి గా ఏర్పడిన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు సురేష్ కుమార్, సుమంత్ అబ్రహం, శిష్ట నాగేశ్వరరావు, భార్గవ్ సుతేజ్, పీజే గణేష్ కుమార్, కిరణ్ కుమార్, వెస్లీ, ధనుంజయ్, వరప్రసాద్, కార్తీక్, రాధిక, ఇంద్రజ, మహాలక్ష్మి , కృష్ణవేణి, వెంకన్న పాత్రుడు, బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విశాఖలో నేడు ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌక జాతికి అంకితం

విశాఖపట్నం వార్త మిర్రర్ : ఏపీలో నౌకాదళం హైడ్రోగ్రాఫిక్ సర్వేలకోసం ఉద్దేశించిన %×చీూ% నిర్దేశక్ నౌకను నేడు జాతికి అంకితం చేయనున్నారు. విశాఖ నావెల్ డాక్ యార్డ్లో జరగనున్న ఈ కార్యక్రమానికి రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేత్ పాల్గొని నిర్దేశక్ నౌకను జాతికి అంకితమిస్తారు కోల్కతాలోని జీఆర్ఎస్ఈలో దేశీయంగా 80శాతం పరికరాలతో ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌక నిర్మాణం జరిగింది. 110 మీటర్ల పొడవు, 3800టన్నుల బరువైన ఈ నౌకను రెండు ఇంజిన్లతో రూపకల్పన చేశారు.




# ఓయూలో బీఆర్ఎస్వి విద్యార్థి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 18....సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మొహం పెట్టుకొని ఓయూ లో నిరుద్యోగ కృతజ్ఞత సభ పెట్టారని బీఆర్ఎస్వి విద్యార్థి నాయకులు ప్రశ్నిస్తున్నారు. కేవలం సంవత్సర కాలంలో 6 వేల ఉద్యోగాలు ఇచ్చి దాని కోసం నిరుద్యోగ సభ పెడుతున్నారా అని ప్రశ్నించారు. నిరుద్యోగ సమాజానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని, సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు వేసే వరకు బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం నిరంతరం పోరాడుతూనే ఉంటుందన్నారు. ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఓయూ జెఏసి నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి మద్దతుగా ఏర్పాటుచేసిన కృతజ్ఞతా సభను బీఆర్ఎస్వి పార్టీ విద్యార్థి నాయకులు అడ్డుకునే యత్నం చేయగా వారిని పోలీస్ లు అరెస్ట్ చేసి ఓయూ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జీడి అనిల్ ,జంగయ్య , బొల్లు నాగరాజ్, ప్రశాంత్, అశోక్, శ్రీనునాయక్, మిథున్, నాగేందర్,అవినాష్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సినీ కార్మికుల కోసం మెగా ఈ-శ్రమ్ నమోదు శిబిరం

## ::: ప్రముఖ సినీ నిర్మాత డా.కంచర్ల అచ్యుతరావు



విశాఖపట్నం వార్త మిర్రర్ : ఆంధ్రప్రదేశ్ సినీ పరిశ్రమలోని కళాకారులు, ఉద్యోగులు, కార్మికుల కోసం ఈనెల 31న మెగా ఈ-శ్రమ్ నమోదు శిబిరరం నిర్వహిస్తున్నట్టు ఏపీ ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు అధినేత, ప్రముఖ సంఘసేవకులు, సినీ నిర్మాత డా. కంచర్ల అచ్యుతరావు తెలియజేశారు. బుధవారం ఈ మేరకు విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుడూ, విశాఖలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఉదయం 9గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ ఈ శిబిరం కొనసాగుతుందన్నారు. విశాఖతోపాటు చుట్టుప్రక్కల ప్రాంతాల సీని కార్మికులంతా తరలి వచ్చి ఈ-శ్రమ్ కార్డుల కోసం వివరాలు నమోదు చేయించుకోవాలని కోరారు. కేంద్రప్రభుత్వం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-శ్రమ్ కార్డు ద్వారా ఎన్నో ఉపయోగాలు, ఇన్స్యూరెన్స్ కూడా నమోదు చేయించుకున్నవారికి కవర్ అవుతాయన్నారు. రానున్న రోజుల్లో ఈ-శ్రమ్ కార్డులు సీనికార్మికులు, సిబ్బందికి 24 ఫ్రేమ్స్ లో పనిచేసే సిబ్బందికి ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని సినిమా రంగాన్ని మరింత అభివృద్ధి చేయడంతోపాటు, పరిశ్రమను విశాఖ తరలించడానికి చక చకాగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే సినీ పరిశ్రమను విశాఖ తరలించాలని కోరుతూ కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని కలిసి వినతి పత్రం ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారను. భారత దేశంలో ఉన్న వారికి ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో అంతకంటే ముఖ్యంగా ఈ-శ్రమ్ కార్డు కూడా ఉండాలని డా. కంచర్ల సూచించారు. విశాఖనగరానికి చెందిన సినీ, టీవి కళాకారులు, కార్మికులు తప్పనిసరిగా ఈ-శ్రమ్ కార్డులు పొందాలనే లక్ష్యంతోనే ప్రత్యేకంగా నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు డా.కంచర్ల అచ్యుతరావు వివరించారు.

# అసెంబ్లీలో కోమటిరెడ్డి వేంకట రెడ్డి పై హరీష్ రావు చేసిన వాక్యాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తీవ్రంగా ఖండించారు

ప్రతి పక్ష నాయకుడు తాగి ఫామ్ హౌస్ లో పడుకుని ఉంటే ఇక్కడ మాత్రం హరీష్ రావు తెలంగాణ కోసం మంత్రి పదవి త్యాగం చేసిన రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి పై ఇలాంటి మాటలు మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. వాళ్ళ మామా గుర్తుకు వచ్చి హరీష్ రావు ఈ మాటలు మాట్లాడినట్లు ఉందన్నారు. ప్రతిపక్ష నాయకుడు తన బాధ్యత వహించకుండా తాగి ఫామ్ హౌస్ లో పడుకున్నారని. మీకు ఉన్న అలవాట్లు మాకు ఉన్నాయని అనుకోవటం ఆచర్యంగా ఉందన్నారు. గతంలో ఇప్పటి ప్రతి పక్ష నాయకుడు తాగి హెలికాప్టర్ నుండి కిందపడ్డ విషయం అందరికి తెలిసిందే అన్నారు. తెలంగాణ కోసం అగ్గిపెట్ట దొరకలేదాని డ్రామాలు ఆడిన మీరు ఈరోజు తెలంగాణ కోసం మంత్రి పదవి తాగ్యం చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై వాక్యాలు చేయడం సరికాదని మరోసారి ఇలాంటి మాటలు మాట్లాడితే ఎవరు క్షమించారన్నారు.




# లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్న వితరణ

దేవర కొండ డిసెంబర్ 18 వార్త మిర్రర్ : అమ్మతనంలో ఉన్న గొప్ప గుణం అన్నదానం అని ప్రేమ, అంకిత భావంతో తో వడ్డించి, అన్నదానం చేయడం ద్వారా మీకు ఎదుటి వారితో ఒక లోతైన సంబంధం ఏర్పడుతుంది అని లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి అన్నారు. దేవరకొండ పట్టణంలో బుధవారం నాడు స్థానిక వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సెక్రటరీ, దేవరకొండ డిసి పగిడిమర్రి అలివేలుమంగ-శ్రీనయ్య ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివాహ వార్షికోత్సవం నిర్వహించుకుంటున్న పగిడిమర్రి అలివేలుమంగ-శ్రీనయ్య లు వృద్ధ మాతలకు అన్నవితరణ నిర్వహించి వారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సభ్యులు వారిద్దరిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ ప్రేమ, అంకిత భావంతో తో వడ్డించి, అన్నదానం చేయడం ద్వారా ఎదుటి వారితో ఒక లోతైన సంబంధం ఏర్పడుతుంది అని మీరు దీనిని గొప్ప అంకిత భావంతో చెయ్యడం ద్వారా ఒకరికి జీవితాన్నిచ్చే అవకాశం మీరు పొందుతున్నారు అని ఇది ఎంతో ప్రాముఖ్యమైంది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు డీసీ వనం శ్రీనివాస్, వృద్ధాశ్రమం మేనేజర్ పగిడిమర్రి జానకి చిట్టెమ్మ శిరందాసు సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ టీటీడీ మెంబర్ దర్గా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్న అభిమానులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 18... మాజీ టీటీడీ మెంబర్ దర్గా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు లాలాపేట్ లోని ఆయన నివాసంలో అభిమానులు శ్రేయోభిలాషులు కేక్ కట్ చేసి, టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దర్గా సురేందర్ రెడ్డి కి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బబన్ గౌడ్, కిషోర్ యాదవ్, రాజేష్ వైష్ణవ్, విశాల్, సృజన్ గౌడ్ మున్నా, సురేష్ గౌడ్, వెంకట్, నాను నాయక్ నాయక్, మధుసూదన్ రెడ్డి, నజయ్ ముదిరాజ్ సందీప్ రెడ్డి తో పాటు పలువురు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.